తనిఖీలు నిల్.. కలెక్షన్లు ఫుల్.!

- అపరిశుభ్రంగా హోటళ్లు
- నాణ్యత లేని ఫుడ్
- అనారోగ్యం పాలవుతున్న ప్రజలు



15 హోటళ్లు ఉన్న భవనం

హైదర్‌నగర్, మే 10 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలో కొన్ని హోటల్స్ యజమానులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. పేరుకు పెద్ద హోటళ్లు.. లోపలికి వెళ్లి చేస్తే అంతా అపరిశుభ్రం. తినుబండారాల్లో పురుగులు, కుళ్లిన ఆహార పదార్థాలు బయటపడిన సందర్భాలున్నాయి. తనిఖీలు చేయాల్సిన ఫుడ్‌సేఫ్టీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుండడంతో హోటల్ యజమానులు ఆడిందే ఆట.. పాడిందే పాటగా మారిపోయింది. ఆకలితో హోటల్‌కు వచ్చిన ప్రజలు క్వాలిటీ లేని ఫుడ్ తిని అనారోగ్యం పాలవుతున్నారు. తక్షణమే అధికారులు హోటళ్లలో తనిఖీలు చేపట్టి ప్రజారోగ్యానికి పెద్దపీట వేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

వందల సంఖ్యలో రెస్టారెంట్లు

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అడ్డగుట్ట, భాగ్యనగర్‌కాలనీ, కేపీహెచ్‌బీ కాలనీ, హైదర్‌నగర్ ప్రాంతాల్లో వందల సంఖ్యలో బేకరీస్, హోటళ్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. కేపీహెచ్‌బీకాలనీ బస్టాపు సమీపంలో ఉన్న ఒక భవనంలో ఏకంగా 15 వరకు పెద్ద రెస్టారెంట్లు ఉన్నాయి. చాలా హోటళ్లలో కాలం చెల్లిన ఆహారపదార్థాలు, ఫ్రిజ్‌లలో మాంసం నిల్వ చేస్తూ.. మసాలాలు ఎక్కువగా వాడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. రెస్టారెంట్ల నుంచి వచ్చే వ్యర్థాలను నేరుగా డ్రైనేజీలో కలుపుతున్నారు. ఫలితంగా మ్యాన్‌హోల్స్ నిండి రోడ్డుపై మురుగు పారుతోంది.

ఫుడ్‌సేఫ్టీ అధికారుల జాడేది..?

నగరంలో ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు జీహెచ్ఎంసీ ఆద్వర్యంలో ఫుడ్‌సేఫ్టీ అధికారులను నియమించారు. వారు నగరమంతట తిరిగి హోటళ్లలో తనిఖీలు చేస్తున్నప్పటికి కూకట్‌పల్లిలో తనిఖీలు చేపట్టడం లేదు. తనిఖీలు చేపట్టాల్సిన అధికారులు కేవలం కార్యాలయానికే పరిమితమవుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికుల నుంచి ఎన్ని ఫిర్యాదులు వచ్చిన ఎస్ఆర్‌పీలు అంతా తామై వ్యవహారాలను నడుపుతుండటంతో హోటల్స్ రెస్టారెంట్ల వ్యాపారులు రెచ్చిపోతున్నారు. పైగా రెస్టారెంట్లకు, హోటల్స్‌కు ఇష్టారీతిగా అనుమతులు ఇవ్వడంతో సదరు వ్యాపారస్తులు ఒకేచోట పదుల సంఖ్యలో వ్యాపారాలు నిర్వహిస్తూ ట్రాఫిక్ సమస్యకు కారణమవుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని హోటళ్లలో తనిఖీలు చేపట్టి నిబంధనలు పాటించని హోటళ్లను సీజ్ చేయాలని, యజమానులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

తనిఖీలు చేపట్టడం లేదు

ఫుడ్‌సేఫ్టీ అధికారులు హోటళ్లలో తనిఖీలు చేపట్టడం లేదు. దీంతో హోటల్ యజమానులు కనీస శుభ్రత పాటించడం లేదు. నగరంలో మాదిరిగానే కూకట్‌పల్లి అధికారులు స్పందించి రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించాలి.

\- సురేశ్‌బాబు, అడ్డగుట్ట

త్వరలో తనిఖీలు

జీహెచ్ఎంసీ నిబంధనలకు అనుగుణంగా హోటల్స్ రెస్టారెంట్స్ నిర్వహించాలి. తాజా కూరగాయాలు, మాంసహార ఉత్పత్తులు మాత్రమే వినియోగించాలి. కిచెన్‌తో పాటు రెస్టారెంట్ అంతా శుభ్రంగా ఉండాలి. ఫిర్యాదు అందితే గంటల వ్యవధిలో తనిఖీలు చేస్తున్నాం. త్వరలో ఆకస్మిక తనిఖీలు ఉంటాయి.

\- పవన్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్, కూకట్‌పల్లి సర్కిల్

మచ్చుకి కొన్ని ఘటనలు

- కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని ఓ హోటల్‌లో గత నెల 6న రామకృష్ణ అనే వ్యక్తి చికెన్ బిర్యాని ఆన్‌లైన్ ద్వారా ఆర్డర్ పెట్టాడు. భోజనం చేద్దామని పార్సిల్ ఓపెన్ చేయగానే అందులో బొద్దింక కనిపించింది. దీంతో సదరు వ్యక్తి 'ఎక్స్' వేదికగా జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. పదిరోజులు గడిచిన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.
- అడ్డగుట్టలోని ఓ హోటల్‌లో ఉదయం టిఫిన్ చేసేందుకు విజయ్ అనే వ్యక్తి గత నెల 18న మూడు ప్లేట్ల ఇడ్లీలు, రెండు మసాలా దోశ పార్సిల్ తీసుకెళ్లాడు. టిఫిన్ చేస్తున్న సమయంలో దోశలో వెంట్రుకలు వచ్చాయి. అధికారులకు ఫిర్యాదు చేస్తే అలాంటివి సాధారణమంటూ మాట దాటవేశారు.



అపరిశుభ్రంగా ఉన్న ఓ హోటల్ వంట గది



ఎస్‌హెచ్‌వో రాజేశ్‌తో సమావేశమైన బీజేపీ నాయకులు

అక్రమ వలసదారులపై చర్యలు తీసుకోండి

- కూకట్‌పల్లి ఎస్‌హెచ్‌వోకు బీజేపీ నేతల వినతి

కేపీహెచ్‌బీకాలనీ, మే 10 (ఆంధ్రజ్యోతి): భారతదేశంలో నిబంధనలకు విరుద్ధంగా నివాసముంటున్న పాకిస్థాన్, బంగ్లాదేశ్ వలసదారులను వెంటనే కూకట్‌పల్లి ప్రాంతం నుంచి పంపించేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కూకట్‌పల్లి ఎస్‌హెచ్‌వో రాజేశ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అక్రమంగా దేశంలోకి చొరబడి కూకట్‌పల్లి ప్రాంతంలో నివాసముంటున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ భద్రతను దృష్టిలో పెట్టుకుని పోలీసులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని వారు అన్నారు. కార్యక్రమంలో వడ్డేపల్లి రాజేశ్వరావు, శ్రీకర్‌రావు, కాంతారావు, శైలేశ్ కుమార్, విజయ భవాని తదితరులు పాల్గొన్నారు.

నాలాల్లో వ్యర్థాలు తొలగించాలి

కూకట్‌పల్లి, మే 10 (ఆంధ్రజ్యోతి): మురుగు నీరు ఇళ్లలోకి రాకుండా మూసాపేట పరిధిలో ఉన్న నాలాల్లో ఉన్న వ్యర్థాలను వెంటనే తొలగించాలని కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మూసాపేట కబీర్‌నగర్‌లోని నాలాలను శనివారం కార్పొరేటర్ పరిశీలించారు. నాలాల్లో వ్యర్థాలు పేరుకుపోవడంపై జీహెచ్ఎంసీ అధికారులకు ఆయన సమాచారం అందించారు. రానున్నది వర్షాకాలం అని, ఎప్పటికప్పుడు నాలాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ వర్షిణి, బీజేపీ నాయకులు స్వామి, రమేశ్‌నాయర్, సతీష్‌చారి, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీనగర్‌లో నాలా పూడికతీత పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహా బేగం

పూడికతీత పనుల్లో వేగం పెంచండి

- కార్పొరేటర్ సబీహ బేగం

కూకట్‌పల్లి, మే 10 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలోగా నాలా పూడికతీత పనులు పూర్తి చేయాలని కార్పొరేటర్ సబీహాబేగం సిబ్బందికి సూచించారు. అల్లాపూర్ డివిజన్ లక్ష్మీనగర్ ఫ్రెండ్స్ కాలనీలోని నాలాలో పేరుకుపోయిన వ్యర్థాల తొలగింపు పనులను కార్పొరేటర్ పరిశీలించారు. నాలాల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు, రవీందర్‌రెడ్డి, మహమ్మద్ నూర్‌ఖాన్, రమణాచారి, యోగిరాజు తదితరులు పాల్గొన్నారు.



శ్మశానవాటిక సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్

శ్మశానవాటిక సుందరీకరణ పనులు ప్రారంభం

ఓల్డుబోయినపల్లి, మే 10 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్ మందుల బస్తీలోని శ్మశానవాటిక సుందరీకరణ పనులకు శనివారం కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్ శంకుస్థాపన చేశారు. శ్మశానవాటిక సుందరీకరణకు రూ.50లక్షలు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే కృష్ణారావుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ ఏఈ ఆశ, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, సీనియర్ నాయకులు గడ్డం నర్సింహ, యాదగిరి, దేవేందర్‌రాజు, శ్రీధర్ శ్రీనివాస్, కమల రాజశేఖర్, రవీందర్, జగన్నాథం, రఘు, మహేశ్, ప్రవీణ్, రాజేందర్, ముఖేశ్, ముత్యాలు, మోహన్ పాల్గొన్నారు.



ఫిరోజ్‌గూడలో స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

ఫిరోజ్‌గూడలో కార్పొరేటర్ పర్యటన

బాలానగర్, మే 10 (ఆంధ్రజ్యోతి): ఫిరోజ్‌గూడ ఆంజనేయ స్వామి వీధిలో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి శనివారం జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. వీధిలో కలుషిత నీటి సమస్య ఉన్నట్లు స్థానికులు కార్పొరేటర్‌కు విన్నవించారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ అనిల్‌కుమార్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సీఐని సన్మానిస్తున్న దళిత ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ కవిత

బాలానగర్ సీఐకి అభినందనలు

బాలానగర్, మే 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయిలో ఉత్తమ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా బాలానగర్ సీఐ నర్సింహ రాజు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన్ను పలువురు శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సీఐని సన్మానించిన వారిలో దళిత ఐక్య వేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల కవిత, సత్యనారాయణ, శేఖర్, రిషీ, సందీప్, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు కర్క నాగరాజు, హెచ్ఏడబ్ల్యూ యూనియన్ నాయకులు శ్రీనివాస్‌బాబు, కూతాడి కృష్ణ, నాగార్జున, ఫిరోజ్‌గూడా నాయకులు ప్రభాకర్, సదానంద్, యాదయ్య, సుధాకర్, రాము, నర్సింహ, సత్యనారాయణ, శ్యాంకుమార్, మనోజ్ ఉన్నారు.

అందాల పోటీల నిర్వహణ సబబేనా..?

- ఎమ్మెల్యే కృష్ణారావు
- సైనిక సంక్షేమ నిధికి రూ.10 లక్షలు ప్రకటన



సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, మే 10 (ఆంధ్రజ్యోతి): దేశంలో యుద్ధ వాతావరణం నెలకొందని, ఇలాంటి ఉద్రిక్త పరిస్థితుల్లో అందాల పోటీలు నిర్వహించడం సబబేనా అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ భారత సైనికులకు అండగా నిలవాలని కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ అందాల పోటీలపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించుకోవాలన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో అసువులు బాసిని వీరజవాన్లకు ఎమ్మెల్యే కృష్ణారావు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సైనిక సంక్షేమ నిధికి రూ.10 లక్షలు

పాకిస్థాన్‌తో భారత్ చేస్తున్న ధర్మయుద్ధానికి మద్దతు తెలుపుతూ సైనిక సంక్షేమ నిధికి రూ.10 లక్షలు అందించనున్నట్టు ఎమ్మెల్యే కుమార్తె శ్రీలత, కుమారుడు సందీప్‌రావు ప్రకటించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత..

కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫతేనగర్‌కు చెందిన రవిశంకర్‌కు సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా మంజూరైన రూ.1.50లక్షల చెక్కును శనివారం ఎమ్మెల్యే కృష్ణారావు అందజేశారు. ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతోందన్నారు.

నేడు టీడీపీ నాయకుల సమావేశం

కేపీహెచ్‌బీకాలనీ, మే 10 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ కేపీహెచ్‌బీ నాయకుల సమావేశాన్ని ఆదివారం సాయంత్రం 5 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకురాలు ఉప్పల పద్మాచౌదరి తెలిపారు. శనివారం పద్మాచౌదరి మాట్లాడుతూ, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి నందమూరి సుహాసిని సూచనల మేరకు కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని పాలాంటి మిల్క్‌షాపు ఎదురుగా ఉన్న భవనంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డివిజన్ కమిటీతో పాటు అనుబంధ కమిటీల నియామకాల కోసం జరిగే ఈ సమావేశానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు హాజరై వారి సూచనలు, సలహాలు అందించాలన్నారు. కమిటీల్లో పదవుల కోసం ఆసక్తిగల వారి నుంచి దరఖాస్తులను కూడా ఆహ్వానిస్తున్నట్లు పద్మాచౌదరి పేర్కొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, మే 10 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కేజీలు.. రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 13, వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 35, బజ్జిమిర్చి 40, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజీ 10, బీన్స్ 145, క్యారెట్ 24, గోబీ 23, దొండకాయ 23, చిక్కుడుకాయ 55, గోరుచిక్కుడు 40, బీట్‌రూట్ 23, క్యాప్సికం 45, ఆలుగడ్డ 26, కీర 28, దోసకాయ 23, సొరకాయ 15, పొట్లకాయ 18, కంద 85, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 18, మామిడికాయ 15-20, అరటికాయ 9-11, చామగడ్డ 35, ముల్లంగి 4-5, చిలగడదుంప 30, గుమ్మడికాయ 25, నిమ్మకాయలు 60-70, మునగకాయలు 5-6, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 70, పైన పేర్కొన్న ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి: రమేశ్



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న బండి రమేశ్

కేపీహెచ్‌బీకాలనీ, మే 10 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ఏడాదికొకసారైనా వైద్య పరీక్షలు చేయించుకోవాలని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రమేశ్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ ఏడోఫేజ్ బాస్కెట్‌బాల్ గ్రౌండ్‌లో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని రమేశ్ ప్రారంభించారు. తొలుత ఆయన వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజలకు వైద్య పరీక్షలతో పాటు డాక్టర్ల సలహాలు, సూచనలు ఇప్పించడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ నాయకులు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని ఆయన సూచించారు. మెడికవర్ హాస్పిటల్ సహకారంతో వైద్య శిబిరం నిర్వహించిన నితీశ్‌గౌడ్, ప్రవీణ్‌కుమార్, అరవింద్ రెడ్డి, అప్పారావు, రంగస్వామిలను రమేశ్ అభినందించారు. శేరి సతీష్ రెడ్డి, మేకల మైఖేల్, అంజిబాబు, రమణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

- కాంగ్రెస్ లేబర్‌సెల్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి



సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

కూకట్‌పల్లి, మే 10 (ఆంధ్రజ్యోతి): ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘం ఏర్పాటు చేసినందుకు కార్మికులపై యాజమాన్యం కక్ష సాధింపు చర్యలకు పూనుకోవడం సరికాదని, వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని కాంగ్రెస్ లేబర్‌సెల్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కాందాడి సుదర్శన్‌రెడ్డి అన్నారు. కార్మికుల ధర్నాకు శనివారం లేబర్‌సెల్ నాయకులు సప్పిడి బాస్కర్, కాస నర్సింహాయాదవ్ కార్మికులకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. ప్రశాంత్‌నగర్‌లోని టాడ్ ఏరోస్పేస్ కంపెనీలో పని చేస్తున్న ఏడుగురు సిబ్బంది కార్మిక సంఘం ఏర్పాటు చేసినందుకు గాను అందులోనున్న 5 గురిని యూపీ రాష్ట్రానికి బదిలీ చేయడం సమంజసం కాదన్నారు. న్యాయం కోసం వారు 25 రోజులుగా కంపెనీ ముందు బైఠాయించి నిరసన తెలుపుతున్న పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, లేని పక్షంలో ఐఎన్‌టీయూసీ, లేబర్ సెల్ అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని సుదర్శన్‌రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండీ నయిమ్, పాషా, సల్మాన్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

20న జరిగే సమ్మెను విజయవంతం చేయాలి

హైదర్‌నగర్, మే 10(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా ఈ నెల 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ కూకట్‌పల్లి కార్యదర్శి కృష్ణ పిలుపునిచ్చారు. శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనోచారి, దావీద్, రాములు, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ కాలనీలో కార్పొరేటర్ పర్యటన

హైదర్‌నగర్, మే 10(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ జయశంకర్ కాలనీలో కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ శనివారం పర్యటించి సమస్యలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. జయశంకర్ కాలనీలో ఇటీవలే డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, త్వరలోనే సీసీ రోడ్డు వేస్తామన్నారు. కాలనీలో కొన్ని బ్లాక్‌లకు తాగునీరు సరిగా రావడం లేదని కాలనీవాసులు చెప్పగా, అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేష్, పోశెట్టిగౌడ్, మల్లేష్, ఫారూఖ్, బాబూరావు, మోజేష్, బాలకృష్ణ, సలీమ్, రాజమని తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

హైదర్‌నగర్, మే 10(ఆంధ్రజ్యోతి): వేసవి కాలంలో చలివేంద్రాలు వాహనదారులకు, బాటసారులకు దాహార్తిని తీరుస్తాయని కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు అన్నారు. శనివారం రెమిడి హాస్పిటల్స్ వద్ద కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కేపీహెచ్‌బీ సీఐ రాజశేఖర్‌రెడ్డి, డీఐ రవికుమార్, ఎస్ఐలు లింగం, శ్రీలతారెడ్డి పాల్గొన్నారు.



పీహెచ్‌సీ వైద్యురాలితో మాట్లాడుతున్న రాజశేఖర్

ఆరోగ్య కేంద్రంలో బెడ్ల సంఖ్యను పెంచండి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాజశేఖర్

బాలానగర్, మే 10 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బెడ్ల సంఖ్యను పెంచాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ వైద్యాధికారులను డిమాండ్ చేశారు. శనివారం బాలానగర్ పీహెచ్‌సీని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యం కోసం రోజుకు 100 నుంచి 200 మంది ఆరోగ్య కేంద్రానికి వస్తుంటారని, అలాంటి వారికి సరిపడా బెడ్స్ లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వంతో మాట్లాడి ఆరోగ్య కేంద్రంలో బెడ్లను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నేతలు సుగుణ, జగన్, రమణ తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు చేస్తున్న వేదపండితులు

అభయాంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు

పేట్‌బషీరాబాద్, మే 10(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్‌లోని అభయాంజనేయస్వామి ఆలయంలో దశమ వార్షికోత్సవాల సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గోపూజ, విఘ్నేశ్వరపూజ, పుణ్యవచనం, రక్షబంధనం, మంత్రపుష్పం, అగ్నిప్రతిష్ట తదితర పూజలు చేశారు. పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. సోమవారం వరకు ప్రత్యే పూజలు జరుగుతాయని ఆలయ కమిటీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి తెలిపారు.



హన్మంత్‌రెడ్డికి సమస్యలను వివరిస్తున్న డబుల్ ఇళ్లవాసులు

'డబుల్' ఇళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించండి

నిజాంపేట్, మే 10 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. గండిమైసమ్మ మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నివాసితులు బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మంత్‌రెడ్డిని కలిశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో మౌలిక సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నామని, మా సమస్యలను పరిష్కరించాలని కోరారు. అధికారులతో మాట్లాడి మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు.



పూజలు చేస్తున్న సాయికుమార్ పటేల్ తదితరులు

సైనికులు క్షేమంగా ఉండాలని ప్రత్యేక పూజలు

దుండిగల్, మే 10 (ఆంధ్రజ్యోతి): దేశ రక్షణ కోసం పోరాడుతున్న మన సైనికులు దేశ ప్రజల ఆశీస్సులతో చిరంజీవులుగా ఉండి పాక్‌తో జరుగుతున్న యుద్ధంలో విజయం సాధిస్తారని రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ విద్యార్థి నాయకుడు పంతుల సాయికుమార్ పటేల్ అన్నారు. సైనికుల క్షేమం కోరుతూ జగద్గిరిగుట్ట లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ నరేందర్‌చార్యులు, ఆలయ కమిటీ సభ్యులు, చైర్మన్ నరేందర్‌రెడ్డి, రేణుగౌడ్, బుచ్చిరెడ్డి, శ్రావణ్, మల్లికార్జునరెడ్డి, పూజారి శేషు తదితరులు పాల్గొన్నారు.

'సుచిత్ర'లో పగలే 'హైమాస్ట్' వెలుగులు

కుత్బుల్లాపూర్, మే 10 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ సుచిత్ర చౌరస్తాలో విద్యుత్ దీపాలు పగలే వెలుగుతున్నాయి. అది కూడా చౌరస్తాలోని హైమాస్ట్ లైట్లు కావడం గమనార్హం. టైమర్ పని చేయకపోవడంతో నిత్యం ఇక్కడ ఇలా వెలుగుతూనే ఉంటున్నాయని స్థానికులు తెలిపారు. విద్యుత్‌ను ఆదా చేయాలని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించే అధికారులు ఇలా విద్యుత్ దుర్వినియోగం అవుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. నిర్ణీత సమయంలో మాత్రమే ఈ వీధి దీపాలు పని చేసేలా సంబంధిత అధికారులు టైమర్‌ను ఏర్పాటు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.



మిట్ట మధ్యాహ్నం వెలుగుతున్న హైమాస్ట్ లైట్లు



ఎస్‌హెచ్ఓ రాజేశ్‌తో సమావేశమైన బీజేపీ నాయకులు

అక్రమ వలసదారులపై చర్యలు తీసుకోండి

● కూకట్‌పల్లి ఎస్‌హెచ్‌ఓకు బీజేపీ నేతల వినతి

కేపీహెచ్‌బీకాలనీ, మే 10 (ఆంధ్రజ్యోతి): భారతదేశంలో నిబంధనలకు విరుద్ధంగా నివాసముంటున్న పాకిస్థాన్, బంగ్లాదేశ్ వలసదారులను వెంటనే కూకట్‌పల్లి ప్రాంతం నుంచి పంపించేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కూకట్‌పల్లి ఎస్‌హెచ్‌ఓ రాజేశ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అక్రమంగా దేశంలోకి చొరబడి కూకట్‌పల్లి ప్రాంతంలో నివాసముంటున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ భద్రతను దృష్టిలో పెట్టుకుని పోలీసులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని వారు కోరారు. కార్యక్రమంలో వడ్డేపల్లి రాజేశ్వరావు, శ్రీకర్‌రావు, కాంతారావు, శైలేశ్ కుమార్, విజయ భవాని తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీనగర్‌లో నాలా పూడికతీత పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

పూడికతీత పనుల్లో వేగం పెంచండి

● కార్పొరేటర్ సబీహాబేగం

కూకట్‌పల్లి, మే 10 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలోగా నాలా పూడికతీత పనులు పూర్తి చేయాలని కార్పొరేటర్ సబీహాబేగం సిబ్బందికి సూచించారు. అల్లాపూర్ డివిజన్ లక్ష్మీనగర్ ఫ్రెండ్స్ కాలనీలోని నాలాలో పేరుకుపోయిన వ్యర్థాల తొలగింపు పనులను కార్పొరేటర్ పరిశీలించారు. నాలాల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు, రవీందర్‌రెడ్డి, మహమ్మద్ నూర్‌ఖాన్, రమణాచారి, యోగిరాజు తదితరులు పాల్గొన్నార

సమస్యల 'సెంటర్'!



● కాలం చెల్లిన కంప్యూటర్లు
● తాగునీరు, కుర్చీలు, బెంచీలు కరువు
● సిబ్బంది కొరత
● షాపూర్‌నగర్‌లోని మీ సేవ కేంద్రం దుస్థితి ఇదీ

షాపూర్‌నగర్, మే 10 (ఆంధ్రజ్యోతి): నిత్యం వందలాది మందికి వివిధ రకాల పౌర సేవలందిస్తున్న మీసేవ కేంద్రం సమస్యలకు చిరునామాగా మారింది. తాగునీరు వంటి మౌలిక సదుపాయలు లేకపోవడంతో సిబ్బందితో పాటు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. షాపూర్‌నగర్ రైతుబజార్ ప్రాంగణంలోని మీ సేవ కేంద్రంలోని దుస్థితి ఇదీ.



క్యూలో వేచి ఉన్న వినియోగదారులు



కౌంటర్‌లో సేవలందిస్తున్న సిబ్బంది

ప్రారంభం నాటివే దిక్కు..

2003లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అందంగా తీర్చిదిద్దిన భవనంలో అన్ని హంగులతో మీ సేవ కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం మీసేవ కేంద్రం భవనం రంగులు వెలిసిపోయి కళాహీనంగా మారింది. ఇక్కడ తాగునీటి సదుపాయం లేకపోవడంతో మీ సేవ సిబ్బందితో పాటు వివిధ పనులపై వచ్చే ప్రజలు దాహార్తితో అలమటిస్తున్నారు. సిబ్బంది కూర్చోవడానికి సరైన కుర్చీలు, ప్రజలు కూర్చోవడానికి బెంచీలు లేవు. మీసేవ కేంద్రం ప్రారంభంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్లనే ఇప్పటికీ వినియోగిస్తున్నారు. దీంతో అవి తరచూ మొరాయిస్తున్నాయి. ఈ కేంద్రంలో మొత్తం 8 కౌంటర్లు ఉన్నాయి. వీటిలో మూడు ఆధార్ సెంటర్‌కు కేటాయించారు. మీసేవ కేంద్రంలో కుల, ఆదాయ తదితర ధ్రువపత్రాలతో పాటు ఆస్తి పన్ను, విద్యుత్ తదితర బిల్లుల చెల్లింపు, ఇతర సేవలు అందిస్తున్నారు. సిబ్బంది కొరతతో పాటు నిత్యం సర్వర్ సమస్య కారణంగా వేగంగా పనులు కాకపోవడంతో ఎక్కువ సమయంలో మీ సేవ కేంద్రంలో వేచి ఉండాల్సి వస్తోందని వివిధ పనులపై వచ్చే ప్రజలు వాపోతున్నారు.

సిబ్బందికి సకాలంలో అందని జీతాలు

అనేక సమస్యల మధ్య తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్న తమకు సకాలంలో జీతాలు అందడం లేదని మీ సేవ కేంద్రం సిబ్బంది వాపోతున్నారు. చాలీచాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నామని, పనికి తగ్గట్టు తమకు వేతనాలను పెంచాలని, కొత్త కంప్యూటర్లను ఏర్పాటు చేయడంతో పాటు తాగునీరు వంటి మౌలిక సదుపాయలు కల్పించాలని ప్రభుత్వాన్ని సిబ్బంది వేడుకుంటున్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

చాలీచాలని జీతాలతో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటూ పని చేస్తున్న సిబ్బందికి సకాలంలో జీతాలు చెల్లించాలి. పనికి తగ్గట్టు వారికి జీతాలు ఇవ్వాలి. మీసేవ కేంద్రంలో అధునాతన కంప్యూటర్లు, కుర్చీలు, బెంచీలు ఏర్పాటు చేయడంతో పాటు తాగునీటి సదుపాయం కల్పించాలి.



ఎం. జెస్నీఫర్, మీసేవ మేనేజర్

నిజాంపేటలో ఘనంగా మాతృదినోత్సవం

నిజాంపేట్, మే 10 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వాసవి క్లబ్ వనిత ఆనందగిరి ఆధ్వర్యంలో శనివారం మాతృదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాతృమూర్తుల గొప్పతనాన్ని స్మరించుకుంటూ నాలుగు తరాల అమ్మలకు పాదపూజ చేశారు. ఈ వేడుకల్లో వాసవి క్లబ్ అధ్యక్షురాలు సామ్రాజ్య లక్ష్మి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, క్లబ్ కోశాధికారి పద్మ, ప్రధాన కార్యదర్శి రాధిక, అనంత లక్ష్మి, రజిని, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



తల్లులకు పాదపూజ చేసి సన్మానిస్తున్న వాసవి క్లబ్ సభ్యులు



వీకర్ సెక్షన్ కాలనీ రోడ్డుపై ఇసుక మేటలు

రోడ్డుపై ఇసుక మేటలతో ప్రమాదాలు

కుత్బుల్లాపూర్, మే 10 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ బాపూనగర్‌లో పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. బాపూనగర్, వీకర్ సెక్షన్ కాలనీలోని రోడ్డును నెలల తరబడి శుభ్రం చేయకపోవడంతో రోడ్డుపై ఇసుక మేటలు వేసింది. ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ఇసుక మేటలపై వెళ్తూ జారి పడిపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇసుక మేటలను తొలగించి ప్రమాదాలను నివారించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

గంజాయి విక్రేత అరెస్టు

పేట్ బషీరాబాద్, మే 10 (ఆంధ్రజ్యోతి): అక్రమ సంపాదన కోసం బిహార్ నుంచి గంజాయిని తీసుకొచ్చి నగర శివార్లలో విక్రయిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన ప్రకారం.. బిహార్‌కు చెందిన అంజిత్ అన్సారీ (28) కొంపెల్లి సెంటర్ పార్కులోని వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులకు గంజాయిని విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. అతని బ్యాగులో ఉన్న 800 గ్రాముల గంజాయితో పాటు మొబైల్ ఫోను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.



మాట్లాడుతున్న డీసీపీ సురేష్‌కుమార్

శాంతి భద్రతల పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి

● డీసీపీ సురేష్ కుమార్

పేట్ బషీరాబాద్, మే 10 (ఆంధ్రజ్యోతి) : శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అప్పుడు నేరాలు నియంత్రించవచ్చని బాలానగర్ జోన్ డీసీపీ కె.సురేష్‌కుమార్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్‌లోని శ్రీరామలింగేశ్వర ఆంజనేయస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ఏసీపీ హన్మంతరావు, సీఐ గడ్డం మల్లేష్‌లతో కలిసి హాజరయ్యారు. డీసీపీ సురేష్‌కుమార్ మాట్లాడుతూ, అపరిచిత వ్యక్తులు కాలనీలు, బస్తీల్లో వస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. నేరాల నియంత్రణ, నేరస్తులను గుర్తించడంలోనూ సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. కాగా, రాత్రి వేళలో పోలీసు పెట్రోలింగ్‌ను పెంచాలని స్థానికులు డీసీపీకి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గాంధీనగర్ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు జెల్దా రాఘవులు, బీజేపీ నాయకులు రంగా శ్రీనివాస్‌గౌడ్, కె.సత్యనారాయణరావు, పాల్గొన్నారు.



కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న సుదర్శన్‌రెడ్డి, కార్మిక నాయకులు భాస్కర్, నర్సింహయాదవ్


కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

● కాంగ్రెస్ లేబర్‌సెల్ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి

కూకట్‌పల్లి, మే 10 (ఆంధ్రజ్యోతి): ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘం ఏర్పాటు చేసినందుకు కార్మికులపై యాజమాన్యం కక్ష సాధింపు చర్యలకు పూనుకోవడం సరికాదని, వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని కాంగ్రెస్ లేబర్‌సెల్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కాందాడి సుదర్శన్‌రెడ్డి అన్నారు. కార్మికుల ధర్నాకు శనివారం లేబర్‌సెల్ నాయకులు సప్పిడి బాస్కర్, కాస నర్సింహయాదవ్ కార్మికులకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. ప్రశాంత్‌నగర్‌లోని టాడ్ ఏరోస్పేస్ కంపెనీలో పని చేస్తున్న ఏడుగురు సిబ్బంది కార్మిక సంఘం ఏర్పాటు చేసినందుకు వారిలో ఐదుగురిని యూపీ రాష్ట్రానికి బదిలీ చేయడం సరికాదన్నారు. న్యాయం కోసం వారు 25 రోజులుగా కంపెనీ ముందు బైఠాయించి నిరసన తెలుపుతున్న పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, లేని పక్షంలో ఐఎన్‌టీయూసీ, లేబర్ సెల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండీ నయీమ్, పాషా, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ సీఐకి అభినందనలు

బాలానగర్, మే 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయిలో ఉత్తమ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా బాలానగర్ సీఐ నర్సింహరాజు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన్ను పలువురు శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సీఐని సన్మానించిన వారిలో దళిత ఐక్య వేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల కవిత, సత్యనారాయణ, శేఖర్, రిషి, సందీప్, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు కర్క నాగరాజు, హెచ్ఏడబ్ల్యూ యూనియన్ నాయకులు శ్రీనివాస్‌బాబు, కూతాడి కృష్ణ, నాగార్జున, ఫిరోజ్‌గూడా నాయకులు ప్రభాకర్, సదానంద్, యాదయ్య, సుధాకర్, రాము, నర్సింహ, సత్యనారాయణ, శ్యాంకుమార్, మనోజ్ ఉన్నారు.



సీఐని సన్మానిస్తున్న దళిత ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ కవిత



సీఎం సహాయ నిధి ఎల్‌ఓసీని అందజేస్తున్న ఎమ్మెల్యే

అందాల పోటీల నిర్వహణ సబబేనా?

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, మే 10 (ఆంధ్రజ్యోతి): దేశంలో యుద్ధ వాతావరణం నెలకొందని, ఇలాంటి ఉద్రిక్త పరిస్థితుల్లో అందాల పోటీలు నిర్వహించడం సబబేనా అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ భారత సైనికులకు అండగా నిలవాలని కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ, అందాల పోటీలపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించుకోవాలన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో అసువులు బాసిని వీరజవాన్లకు ఎమ్మెల్యే కృష్ణారావు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సైనిక సంక్షేమ నిధికి రూ.10 లక్షలు..

పాకిస్థాన్‌తో భారత్ చేస్తున్న ధర్మయుద్ధానికి మద్దతు తెలుపుతూ సైనిక సంక్షేమ నిధికి రూ.10 లక్షలు అందించనున్నట్టు ఎమ్మెల్యే కుమార్తె శ్రీలత, కుమారుడు సందీప్‌రావు ప్రకటించారు.

సీఎం సహాయ నిధి ఎల్‌ఓసీ అందజేత..

ఫతేనగర్‌కు చెందిన రవిశంకర్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి 1.50 లక్షలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన ఎల్‌ఓసీ పత్రాన్ని లబ్ధిదారుడికి ఎమ్మెల్యే కృష్ణారావు శనివారం అందజేశారు. ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతున్నదన్నారు.

ప్రాణాలు పోతున్నా పట్టదాయె!

ప్రమాదాలకు కేరాఫ్‌గా కైసర్‌నగర్ రోడ్డు
నివారణ చర్యలపై అధికారుల నిర్లక్ష్యం
డివైడర్లు ఏర్పాటు చేయాలంటున్న స్థానికులు

గాజులరామారం, మే 10 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్‌లోని కైసర్‌నగర్ నుంచి దేవేందర్ నగర్ మీదుగా గాజులరామారం వెళ్లే ప్రధాన రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ రోడ్డుపై ఎన్ని ప్రమాదాలు జరిగినా, ప్రజల ప్రాణాలు పోతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. ప్రమాదం జరిగినప్పుడు ఘటనా స్థలానికి వచ్చి హడావుడి చేసి వెళ్తున్నారే తప్ప పరిష్కారం మాత్రం చూపడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

● గతంలో కైసర్‌నగర్ ప్రధాన రోడ్డుపై హనుమాన్ ఆలయ సమీపంలో షాపూర్‌నగర్ నుంచి దుండిగల్ బైక్‌పై వెళ్తున్న ఇంజినీరింగ్ విద్యార్థులు డీసీఎం వ్యాన్‌ను వెనుక నుంచి ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఇద్దరిలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు గాయాలతో ఆస్పత్రి పాలయ్యాడు. అర్ధరాత్రి సమయంలో దేవేందర్‌నగర్ చౌరస్తాలో ఒక భారీ టిప్పర్ మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని ఢీకొట్టడంతో వాహనదారుడి కాలు విరిగి ఆస్పత్రి పాలయ్యాడు. మరో ఘటనలో కైసర్‌నగర్ నుంచి గాజులరామారం వైపు వస్తున్న కారు దేవేందర్‌నగర్ చౌరస్తాలోని మూలమలుపు వద్ద నుంచి వెళ్తున్న వ్యక్తులను ఢీకొట్టింది. డ్రైవర్ భయంతో కారును వేగంగా నడపడంతో గాజులరామారం ఎల్ఎన్ బార్ ఎదురు రోడ్డులోని ఓ ఇంటికి పాల ప్యాకెట్ కోసం వచ్చిన వ్యక్తిని బలంగా ఢీకొట్టడంతో 100 మీటర్ల దూరంలో ఎగిరిపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఇలా అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నా నివారణలో అధికారులు విఫలమవుతున్నారు.



ప్రమాదాలు జరుగుతున్న రోడ్డు ఇదే

అధికారుల నిర్లక్ష్యం



దేవేందర్‌నగర్ రోడ్డులో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. గాజులరామారం నుంచి కైసర్‌నగర్ వరకు ఉన్న రోడ్డులో డివైడర్లు లేవు. షాపూర్‌నగర్, చింతల్, గాజులరామారం నుంచి మియాపూర్ వెళ్లేందుకు ఇది ప్రధాన రహదారిగా మారడంతో వాహనాల తాకిడి పెరిగింది. తక్షణమే డివైడర్‌ను ఏర్పాటు చేయించాలి.

- చెట్ల వెంకటేష్, బతుకమ్మబండ

డివైడర్లు లేకపోవడంతోనే..

వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు అధికారులు రోడ్డుపై డివైడర్లను ఏర్పాటు చేయకపోవడంతో కొందరు వాహనాలను మితిమీరిన వేగంతో నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే అధికారులు స్పందిస్తున్నారని, తర్వాత ప్రమాదాల నివారణపై దృష్టి సారించడం లేదనిపరిసర ప్రాంతాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



చందానగర్‌లో అగ్నిప్రమాదానికి గురైన ఓ భవనం(ఫైల్)

భారీ భవనాల్లో తరచూ అగ్నిప్రమాదాలు

● అధికారుల నిర్లక్ష్యంపై వ్యక్తమవుతున్న విమర్శలు

చందానగర్, మే 10(ఆంధ్రజ్యోతి): అధికారుల నిర్లక్ష్యం, భవన యజమానుల దురాశతో తరచూ అగ్నిప్రమాదాలు చోటుచేసుకుని కోట్ల రూపాయల మేర ఆస్తినష్టం జరుగుతోంది. అగ్నిమాపక నిబంధనలు పాటించకపోవడంతో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో ప్రతి ఏడాది ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ప్రమాదాల కారణంగా ఆస్తి, ప్రాణ నష్టం జరుగుతోంది. అనుమతులకు మించి అదనపు అంతస్తులు నిర్మిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమంగా నిర్మించిన అంతస్తులకు విద్యుత్ సరఫరా ఇవ్వడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నాసిరకమైన వైరింగ్ సైతం అగ్ని ప్రమాదాలకు కారణమని విద్యుత్ నిపుణులు చెబుతున్నారు.



హెచ్‌ఎంటీ స్వర్ణపురి కాలనీలో రోడ్డుపై తవ్వి వదిలేసిన గుంత

రోడ్డును తవ్వి వదిలేశారు

మియాపూర్, మే 10(ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ హెచ్‌ఎంటీ స్వర్ణపురి నుంచి వెదిరేస్టేట్ వెళ్లే రహదారిలో తాగునీటి పైప్‌లైన్ నిర్మాణం కోసం 25 రోజుల క్రితం రోడ్డు మధ్యలో గుంతలు తవ్వి వదిలేశారు. ఈ మార్గంలో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పైప్‌లైన్ పనులను త్వరగా పూర్తి చేసి రోడ్డుకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు రామాలయంలో విశేష ఉత్సవాలు

భెల్‌కాలనీ, మే 10(ఆంధ్రజ్యోతి): నరసింహ జయంతి సందర్భంగా ఆదివారం బీహెచ్‌ఈఎల్ ఎంఐజీకాలనీలోని రామాలయంలో విశేష ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. కల్యాణ మండపంలో సాయంత్రం 6 గంటలకు నరసింహ అవతార వైభవం, రామాయణంలో నరసింహ తత్వంపై మధుర భారతి రామానుజ దాస డాక్టర్ వోలేటి రవికుమారాచార్య స్వామిచే ప్రవచనం జరుగుతుందన్నారు.

వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో..

భెల్ టౌన్‌షిప్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం నరసింహ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు, అర్చనలు జరగనున్నాయి. సాయంత్రం దేవాలయ దశావతార మండపంలో సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం ఉంటుంది. సామూహిక నామపారాయణంలో పాల్గొనాలనుకునే భక్తులు దేవాలయ కార్యాలయంలో సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏసీపీ శ్రీనివాసరావు

చలివేంద్రం ప్రారంభం

హైదర్‌నగర్, మే 10(ఆంధ్రజ్యోతి): వేసవి కాలంలో చలివేంద్రాలు వాహనదారులకు, బాటసారులకు దాహార్తిని తీరుస్తాయని కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు అన్నారు. శనివారం రెమిడి హాస్పిటల్స్ వద్ద కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమిషనర్ ఆదేశాల మేరకు కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, డీఐ రవికుమార్, అడ్మిన్ ఎస్‌ఐ లింగం, ఎస్‌ఐ శ్రీలతారెడ్డి, మౌనికారెడ్డి పాల్గొన్నారు.



న్యాయం చేయాలని కోరుతూ
సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

● కాంగ్రెస్ లేబర్‌సెల్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి

కూకట్‌పల్లి, మే 10(ఆంధ్రజ్యోతి): ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘం ఏర్పాటు చేసినందుకు కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు పూనుకున్న యాజమాన్యం కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కాంగ్రెస్ లేబర్‌సెల్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కాందాడి సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కార్మికుల ధర్నాకు శనివారం లెబర్‌సెల్ నాయకులు సప్పిడి భాస్కర్, కాన నర్సింహయాదవ్ కార్మికులకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. ప్రశాంత్‌నగర్‌లోని టాడ్ ఏరోస్పేస్ కంపెనీలో పనిచేస్తున్న ఏడుగురు సిబ్బంది కార్మిక సంఘం ఏర్పాటు చేసినందుకు గాను అందులోనున్న ఐదుగురిని యూపీకి బదిలీ చేయడం సమంజసం కాదన్నారు. న్యాయం కోసం వారు 25 రోజులుగా కంపెనీ ముందు బైఠాయించి నిరసన తెలుపుతున్నా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, లేనిపక్షంలో ఐఎన్‌టీయూసీ లేబర్ సెల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

కలుషిత నీటి సమస్యను పరిష్కరించండి

బాలానగర్, మే 10 (ఆంధ్రజ్యోతి): ఫిరోజ్‌గూడ ఆంజనేయ స్వామి వీధిలో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి శనివారం జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. వీధిలో కలుషిత నీటి సమస్య ఉన్నట్లు స్థానికులు కార్పొరేటర్‌కు విన్నవించారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ అనిల్‌కుమార్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఐటీ కారిడార్‌లో అధికారుల కొరత

● శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ముందుకుసాగని అభివృద్ధి పనులు
● సరిపడా ఉద్యోగులు లేకపోవడమే కారణమంటున్న ప్రజలు
● పోలీస్ సిబ్బంది కొరతతో శాంతిభద్రతల సమస్యలు
● ఉన్నతాధికారులు దృష్టి సారించాలని కోరుతున్న స్థానికులు

మియాపూర్, మే 10(ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు కుగ్రామంగా ఉన్న శేరిలింగంపల్లి ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెంది ఐటీ కారిడార్‌గా రూపుదిద్దుకుంది. వెస్ట్‌జోన్ పరిధిలో ఉన్న ఈ నియోజకవర్గంలో 10 డివిజన్లు ఉండగా.. మరో రెండు డివిజన్లు పాక్షికంగా ఉన్నాయి. పది లక్షలకు పైగా జనాభా ఉన్న ఈ నియోజకవర్గంలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు అవసరమైన అన్ని శాఖల్లో అధికారుల కొరత ఉంది. ప్రధానంగా రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, ట్రాఫిక్, అభివృద్ధి పనుల విషయంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. మరోపక్క పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నియోజకవర్గంలో ఉన్న పోలీస్‌స్టేషన్లు, సిబ్బంది సరిపోవడం లేదు. వివిధ రకాల ఇబ్బందులతో పాటు న్యాయపరమైన ఆలస్యం జరుగుతోంది. ఇళ్ల నిర్మాణాల అనుమతులు, అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట, మౌలిక వసతుల కల్పన వంటి అంశాల్లో అధికారుల జోక్యం లేకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. విద్యార్థులు, ప్రజలు వివిధ అవసరాల నిమిత్తం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి పనులు కాకపోవడంతో రోజుల తరబడి తిరగాల్సి వస్తుంది. ప్రతి డివిజన్‌లో లక్షకు పైగా జనాభా ఉండటంతో శాంతిభద్రతలకు సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరించడంలో పోలీస్ సిబ్బంది తీవ్ర పనిఒత్తిడికి లోనవుతున్నారు.



వెస్ట్‌జోన్ జోనల్ కార్యాలయం

భారీగా పన్ను వసూళ్లు..

వివిధ రకాల పన్నుల రూపంలో నియోజకవర్గం నుంచి రూ.1200 కోట్లకు పైగా ఆదాయం వస్తున్నా ఆ స్థాయిలో నిధులు మాత్రం రావడం లేదు. దీంతో అభివృద్ధి పనులు జరగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రోడ్ల విస్తీర్ణం పెరగడకపోవడం, కమర్షియల్ కాంప్లెక్స్‌లు రోడ్లపై ఉండటంతో సరైన పార్కింగ్ లేకపోవడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుంది. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో వేలాది సీసీకెమెరాల నెట్‌వర్క్ ఉన్నప్పటికీ నేరాలు, అసాంఘిక కార్యకలాపాలు పెరుగుతూనే ఉన్నాయి. దీనికి సిబ్బంది కొరతే కారణమని ప్రజలు చెబుతున్నారు. ప్రభుత్వం స్పందించి అన్ని ప్రభుత్వ శాఖల్లో అవసరమైన మేర అధికారులను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

వసతులు కల్పించడం లేదు



శరవేగంగా అభివృద్ధి చెందుతున్న శేరిలింగంపల్లిలో అందుకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించలేకపోతున్నారు. అధికారులు పన్ను వసూళ్లపై చూపే శ్రద్ధ మౌలిక వసతులు కల్పించడంలో చూపించడం లేదు. మరోవైపు ప్రభుత్వ విభాగాల్లో అధికారులు, సిబ్బంది కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

\- శోభన్, సీపీఎం నాయకుడు

రూ.వేల కోట్లతో అభివృద్ధి చేశాం



నియోజకవర్గంలో ఇప్పటికే రూ.వేల కోట్లతో అభివృద్ధి పనులు చేశాం. అదేవిధంగా వివిధ శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వానికి నివేదించాం. కొండాపూర్ పోలీస్‌స్టేషన్‌కు రెండేళ్ల క్రితమే అనుమతి వచ్చింది. దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో నిధులు తీసుకొస్తున్నాం. కాలనీలు పెరుగుతుండటంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అన్ని సమస్యలను పరిష్కరిస్తాం.

\- ఆరెకపూడి గాంధీ, ఎమ్మెల్యే

చెరువుల సుందరీకరణకు కృషి

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

చందానగర్, మే 10(ఆంధ్రజ్యోతి): భవిష్యత్ తరాలకు మంచి ఆరోగ్యం అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ మక్తా మహబుబ్ చెరువు సుందరీకరణ పనులను శనివారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానసిక ప్రశాంతత కోసం సహజసిద్ధమైన చెట్లు, చెరువులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 64 చెరువులను సుందరీకరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.



చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

మియాపూర్, మే 10(ఆంధ్రజ్యోతి): ఫినిక్స్ ఫౌండేషన్, శంకర నేత్రాలయ సంయుక్తంగా మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నడ్డిగడ్డ తండా గిరిజన భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు ఉచిత కంటి వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



ఉత్సవ విగ్రహాలను యాగశాల ప్రవేశం చేస్తున్న రుత్వికులు



ధ్వజస్తంభం వద్ద జరుగుతున్న పూజలు

ఘనంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

భెల్‌కాలనీ, మే 10(ఆంధ్రజ్యోతి): భెల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వర-యోగేశ్వరస్వామి దేవస్థానం ప్రాంగణంలో ఉన్న అభిషేక లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా శనివారం నిత్య పూజలతో పాటు విశేష హోమాలు నిర్వహించారు. సేవాకాలం, ప్రాభోధికం, యాగశాల ప్రవేశం, ద్వారతోరణపూజ, చతుర్థాన అర్చన, మూలమంత్రహోమం, చందన అలంకరణ, నిత్య పూర్ణాహుతి నిర్వహించారు. మూలమూర్తులకు లక్ష తులసి పూజను ఘనంగా నిర్వహించారు. యాగశాలలో జ్వాలా నరసింహ హోమం, సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణం, చతుస్థాన అర్చన, చక్రాబ్ద మండలారాధన, నిత్యహోమం, భేరి తాండవం తదితర ప్రత్యేక పూజలను ఆలయ ప్రధాన అర్చకుడు భార్గవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శేషవాహనంపై స్వామి వారి ఉత్సవమూర్తులను ఊరేగించారు. ఆదివారం నరసింహ జయంతి సందర్భంగా నిత్యపూజలు, అభిషేకాలు, హోమాలతో పాటు స్వామివారికి విశేష ఉత్సవాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు.

పోలీసులమని భయపెడుతూ దోపిడీ

మియాపూర్, మే 10 (ఆంధ్రజ్యోతి): పోలీసులమంటూ వ్యాపారులను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్న ముఠాను మియాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు శనివారం మియాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ శ్రీనివాసరావు, సీఐ క్రాంతికుమార్ విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. సికింద్రాబాద్‌కు చెందిన గాయని శ్రీకాంత్(36), కడప జిల్లా దువ్వూరుకు చెందిన అమర్నాథ్(41), మల్కాజిగిరి దయానంద్‌నగర్‌కు చెందిన ఎండీ ఇమ్రాన్‌ఖాన్(32) మలక్‌పేట్ సిరిపురం కాలనీకి చెందిన వాసం శ్రీకాంత్(32) ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతున్నాడు. శ్రీకాంత్ కంది జైల్లో వార్డెన్‌గా పనిచేస్తున్నాడు. చెడు వ్యవసనాలకు అలవాటుపడిన శ్రీకాంత్ మిగతా వారితో కలిసి ఐటీసీ కంపెనీల నుంచి సిగరెట్ బాక్సులను తీసుకువచ్చి దుకాణాలకు సప్లై చేస్తున్న వ్యక్తులను గుర్తించి వారి కోసం నిఘా వేసేవారు.



కేసు వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ శ్రీనివాసరావు

క్రైం బ్రాంచ్ పోలీసులమంటూ..

సిగరెట్ బాక్సులను తీసుకొస్తున్న వారిని వెంబడించి తాము క్రైం బ్రాంచ్ పోలీసులమని భయపెడతారు. బాక్సుల్లో గంజాయి, డ్రగ్స్ ఉన్నాయని సమాచారం ఉందంటూ తనిఖీ చేసి వారి వద్ద ఉన్న సిగరెట్లను, ద్విచక్రవాహనం తాళం తీసుకెళ్లేవారు. అనంతరం సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో సరుకును విక్రయించే వారు. కాగా, గాజులరామారానికి చెందిన శ్రీహరి సిగరెట్ గత నెల 7న బొల్లారం ఐటీసీ సిగరెట్ గోదాం నుంచి బాక్సులను తీసుకొని వెళ్లి మాతృశ్రీనగర్‌లో దుకాణాలకు సప్లై చేస్తుండగా శ్రీకాంత్, శ్రీహరి, అమర్నాథ్ హోండా షైన్‌పై వచ్చి అడ్డుకున్నారు. వాహనం తాళం లాక్కుని తాము పోలీసులమని, తనిఖీ చేసి సిగరెట్ బాక్సులను పరీక్షించేందుకు తీసుకువెళ్తామని చెప్పి రూ.50వేల విలువ చేసే సరుకుతో ఉడాయించారు. దీంతో శ్రీహరి ఈ నెల 7న మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఘటన స్థలాల్లో సీసీ కెమెరాలను పరిశీలించి దోపిడీకి పాల్పడుతున్న నిందితులను గుర్తించారు. ఈ నలుగురిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం చేసినట్టు అంగీకరించారు. మియాపూర్, కొల్లూర్, ఆల్వాల్, సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో వీరిపై కేసులు నమోదయ్యాయి. జీడిమెట్ల పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్లి వచ్చారు.

అందాల పోటీల నిర్వహణ సబబేనా?

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
● సైనిక సంక్షేమ నిధికి విరాళం అందజేస్తున్నట్లు ప్రకటన

కూకట్‌పల్లి, మే 10(ఆంధ్రజ్యోతి): దేశంలో యుద్ధ వాతావరణం నెలకొందని, ఇలాంటి ఉద్రిక్త పరిస్థితుల్లో అందాల పోటీలు నిర్వహించడం సబబేనా అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ భారత సైనికులకు అండగా నిలవాలని కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. అందాల పోటీలపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించుకోవాలని సూచించారు. ఆపరేషన్ సిందూర్‌లో అసువులు బాసిన వీరజవాన్లకు ఎమ్మెల్యే కృష్ణారావు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

సైనిక సంక్షేమ నిధికి రూ.10 లక్షల విరాళం..

పాకిస్థాన్‌తో భారత్ చేస్తున్న ధర్మయుద్ధానికి మద్దతు తెలుపుతూ సైనిక సంక్షేమ నిధికి రూ.10 లక్షలు అందించనున్నట్టు ఎమ్మెల్యే కుమార్తె శ్రీలత, కుమారుడు సందీప్‌రావు ప్రకటించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత..

కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫతేనగర్‌కు చెందిన రవిశంకర్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.1.50 లక్షల చెక్కును శనివారం ఎమ్మెల్యే కృష్ణారావు అందజేశారు. ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఎవరికి ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కృష్ణారావు పేర్కొన్నారు.



కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

జయశంకర్ కాలనీలో కార్పొరేటర్ పర్యటన

హైదర్‌నగర్, మే 10(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ జయశంకర్ కాలనీలో డ్రైనేజీ, రోడ్లకు సంబంధించిన సమస్యలు ఉన్నాయని స్థానికులు కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన ఆయన శనివారం కాలనీలో పర్యటించి సమస్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. జయశంకర్‌కాలనీలో ఇటీవలే డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, త్వరలోనే సీసీ రోడ్డు వేస్తామన్నారు. కాలనీలో కొన్ని బ్లాక్‌లకు తాగునీరు సరిగా రావడం లేదని కాలనీవాసులు చెప్పగా, అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మహేష్, పోశెట్టిగౌడ్, మల్లేష్, ఫారూఖ్, బాబూరావు, మోజేష్, బాలకృష్ణ, సలీమ్, రాజమని తదితరులు పాల్గొన్నారు.



సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

20న జరిగే సమ్మెను విజయవంతం చేయాలి

హైదర్‌నగర్, మే 10(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా ఈ నెల 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ కూకట్‌పల్లి కార్యదర్శి కృష్ణ పిలుపునిచ్చారు. శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనోచారి, దావీద్, రాములు, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో సమస్యలు పరిష్కరిస్తాం

● కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

గచ్చిబౌలి, మే 10(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మాదవహిల్స్, శిల్పా వ్యాలీ కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. ఈ కాలనీల సంక్షేమ సంఘాల ఎన్నికల్లో గెలుపొందిన నాయకులు శనివారం కార్పొరేటర్‌ను కలిసి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలు అందజేశారు. కాలనీలో వీధి దీపాలు, ప్రధాన కూడళ్లలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని, సీసీ రోడ్లు వేయాలని వినతిపత్రంలో కోరారు. స్పందించిన కార్పొరేటర్ అన్ని సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తానన్నారు. నూతనంగా ఎన్నికైన వారికి కార్పొరేటర్ అభినందించారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

● కాంగ్రెస్ నేత బండి రమేశ్

కేపీహెచ్‌బీకాలనీ, మే 10 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ఏడాదికొకసారైనా వైద్య పరీక్షలు చేయించుకోవాలని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ ఏడో ఫేజ్ బాస్కెట్‌బాల్ గ్రౌండ్‌లో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని రమేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు వైద్య పరీక్షలతో పాటు డాక్టర్ల సలహాలు, సూచనలు ఇప్పించడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ నాయకులు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. మెడికవర్ హాస్పిటల్ సహకారంతో వైద్య శిబిరం నిర్వహించిన నితీశ్‌గౌడ్, ప్రవీణ్‌కుమార్, అరవిందరెడ్డి, అప్పారావు, రంగస్వామిలను రమేశ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శేరి సతీష్‌రెడ్డి, మేకల మైఖేల్, అంజిబాబు, రమణ తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న బండి రమేశ్